సీఎంఆర్‌సెట్‌లో రక్తదాన శిబిరం



మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్‌సెట్ కళాశాల విద్యార్థులు శనివారం రక్తదానం చేశారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఎంఆర్ గ్రూప్స్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి ప్రారంభించగా అనంతరం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్స్ సీఈఓ అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ నాగరాజు నాయక్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌పై ఫిర్యాదు

మేడ్చల్: మండలంలోని డబీల్‌పూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 112, 113లలో అక్రమ లే అవుట్ చేసి ప్లాట్లు విక్రయిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు సుధాకర్‌రావు అన్నారు. లే అవుట్‌పై మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 112, 113లలో గ్రామ పంచాయతీ, హెచ్‌ఎండీఏల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గ్రామానికి వెళ్లే దారిని ఆక్రమించి లేఅవుట్ చేసి ప్లాట్లు అమ్ముతున్నారని వివరించారు. గ్రామస్తులు అడ్డుకుంటే బెదిరిస్తున్నారని, ఆ లేఅవుట్‌లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని ఆయన రిజిస్ట్రార్‌ను కోరారు.

రూ.3.99 లక్షలు స్వాధీనం

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లోని యూనియన్ బ్యాంక్‌లో అన్నోజిగూడకు చెందిన గృహిణి అండాలు బంగారం తాకట్టు పెట్టి నగదు తీసుకెళ్తుండగా ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై శ్రీకాంత్ ఘట్‌కేసర్ పెట్రోల్ బంక్ దగ్గర నగదును స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఆమె దగ్గరున్న రూ.3.99 లక్షల నగదును సీజ్ చేసి నోటీసు ఇచ్చారు. బ్యాంకు రసీదులు చూపించినా డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో గ్రీవెన్స్ కమిటీ సెల్ అధికారులకు అండాలు ఫిర్యాదు చేశారు. స్వాధీనం చేసుకున్న డబ్బుకు సరైన పత్రాలు లేవని పోలీసులు పేర్కొంటున్నారు.

అదుపుతప్పి వాగులో బోల్తా పడిన వాహనం



శామీర్‌పేట్: బొలేరో వాహనం అదుపు తప్పి వాగు (కాలువ)లోకి శనివారం దూసుకెళ్లింది. వివరాలు.. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి నుంచి మూడుచింతలపల్లి వైపు వెళ్తున్న బొలేరో వాహనం ఉద్దమర్రి గ్రామ పరిధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న వాగులోకి బొలేరో వాహనం దూసుకెళ్లి బోల్తా పడింది. వాగులో నీరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ఈటల గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం



బీజేపీలో చేరిన వారితో బీజేపీ అభ్యర్థి ఈటల



కీసరలో ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్ కోడలు క్షమిత

మేడ్చల్: దేశం కోసం ధర్మం కోసం ఓటర్లు బీజేపీకి ఓటు వేయాలని మండల సీనియర్ నాయకుడు నారెడ్డి నందారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన బీజేపీ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల నరేంద్రమోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని, ప్రపంచంలో అగ్రగామి దేశంగా అవతరించిందని అన్నారు. ఈటల రాజేందర్‌కు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఆయనను గెలిపిస్తే మల్కాజ్‌గిరి పూర్తిగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మేడ్చల్ ప్రాంతంలో బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని, ఆ పార్టీకి ఓటేసినా చేసేదేమీ లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శైలజహరినాథ్, నాయకులు లక్ష్మారెడ్డి, ప్రేందాస్, సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీజేపీకి అండగా..

కీసర: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకుందామని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోడలు క్షమిత పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కీసర తదితర గ్రామాల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా స్పందన వస్తోందని, ప్రజలంతా బీజేపీకి అండగా



రాయిలాపూర్‌లో మాట్లాడుతున్న నందారెడ్డి



ఘట్‌కేసర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నిలుస్తామని, ఈటల రాజేందర్‌కు గెలిపించుకుంటున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్రనేత సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, నాగారం బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్, కీసర మండల అధ్యక్షుడు దేశం మల్లేష్‌గౌడ్, గాలి సంపత్, బోడ శ్రీనివాసరావు, అశోక్‌ముదిరాజ్, రమేష్‌గౌడ్, కోల బాల్‌రాజ్, వంగేపి బాపురెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

మేడ్చల్: మండలంలోని రాయిలాపూర్‌కు చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లు, వివిధ పార్టీలకు చెందిన యువకులు బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్‌లు నర్సింహ ముదిరాజ్, పెంటారెడ్డి తమ అనుచరులతో కలిసి ఈటల నివాసంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నందారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శైలజహరినాథ్, గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ మల్లికార్జున్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ హయాంలోనే దేశం అభివృద్ధి

ఘట్‌కేసర్: మోదీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని బీజేపీ ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు హనుమాన్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రామతీర్థ పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బీఆర్‌ఎస్ భారీ రోడ్ షో

- కార్నర్ మీటింగ్‌కు కేటీఆర్ గైర్హాజరు
- జోష్ నింపిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



కీసరలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

మేడ్చల్: మేడ్చల్‌లో బీఆర్‌ఎస్ భారీ రోడ్ షో నిర్వహించింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోకు హాజరవుతున్నారని భారీగా రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలు నిర్వహించి వివేకానంద విగ్రహం వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పింఛన్లు రావడం లేదని, తులం బంగారం ఎక్కడపోయిందని, కల్యాణలక్ష్మీ ఎందుకు రావడం లేదని, కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాయని, కేసీఆర్ కిట్లు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. తన ప్రసంగంలో కాంగ్రెస్‌పై మల్లారెడ్డి విరుచుకుపడ్డారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికానర్సింహారెడ్డి, నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్‌యాదవ్, రాజమల్లారెడ్డి, శేఖర్‌గౌడ్, సుదర్శన్, విష్ణుచారి, కౌన్సిలర్ ఎస్‌ఆర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, ఉమానాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మరు

కీసర: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైందని, ఇప్పటి వరకు ప్రజలకు చేసిందేమీ లేదని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తరఫున మండల కేంద్రమైన కీసరలో రాగిడి లక్ష్మారెడ్డి సతీమణితో కలిసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నిర్వహించిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత చామకూర డాక్టర్ భద్రారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, కౌకుట్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆర్.ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, నేతలు వెంకటేష్‌ముదిరాజ్, గుర్రం శ్రీధర్‌రెడ్డి, గుర్రం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మీనృసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



స్వామిసేవలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



స్వామిసేవలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి తదితరులు

కీసర: భక్తుల కొంగు బంగారంగా పేరొందిన చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన శనివారం స్వామి వారికి పంచామృత నవ కలశాభిషేకాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. మరోపక్క యాగశాలలో నిర్వహించిన సుదర్శన నారసింహయాగంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు. భక్తులకు లక్ష్మీనృసింహ స్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని సోలీస్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. స్వామిసేవలో మేడ్చల్, ఉప్పల్ ఎమ్మెల్యేలు, చామకూర మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మంత్రి సినీనటుడు బాబుమోహన్, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నేత నక్కా ప్రభాకర్‌గౌడ్ తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.



చీర్యాల ఆలయంలో సుదర్శనారసింహ హోమంలో ఆలయ చైర్మన్ తదితరులు

ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శన

సాక్షి, మేడ్చల్ జిల్లా: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం కూకట్‌పల్లి జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి గౌతమ్, జోనల్ కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్‌తో కలిసి సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఎంతమంది ఓటును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి మురళి, ఎంఆర్‌ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అనాథలకు అండగా విద్యార్థులు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ విద్యార్థులు అనాథ విదార్థులకు సరుకులు అందించి అండగా నిలిచారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, సహాయ్ టీమ్ విద్యార్థులు సేకరించిన ఆర్థిక సాయంతో నగరంలోని కేపీహెచ్‌బీలోని అనాథాశ్రమంలో ఉండే విద్యార్థులకు రూ.లక్ష విలువైన నిత్యావసర సరుకులు, దుస్తులు, ఇతర వస్తువులను అందించి సేవా భావం చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థి సేవా భావం కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ రత్నకుమార్, ఏఓ రాజేశ్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అనాథ పిల్లలకు వస్తువులు అందజేస్తున్న ఎమ్మార్‌సీఈ విద్యార్థుల బృందం

ఈతకెళ్లి క్వారీ గుంతలో యువకుడి మృతి



గౌతమ్ మృతదేహం



గౌతమ్(ఫైల్)

కీసర: క్వారీ గుంతలో సరదాగా ఈత కొట్టేందుకు దిగిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన గౌతమ్(22) ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. వీకెండ్ కావడంతో శనివారం తన మిత్రులు అనురుధ్, అఖిల్‌తో కలిసి కీసరగుట్టకు వచ్చారు. అక్కడి నుంచి అంకిరెడ్డిపల్లిలోని మహాలక్ష్మీ క్రషర్ క్వారీ గుంత వద్దకు చేరుకున్నారు. గుంతలో ఈత కొట్టేందుకు దిగారు. ఈత కొడుతూ ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు గౌతమ్ నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు అతడిని కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్వారీ గుంతలో మునిగి మృతి చెందిన యువకుడి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. తల్లి శివరాణి, సోదరి ఉన్నారు. కుటుంబానికి అండగా ఉన్న కొడుకు మృతి చెందడంతో తల్లిబోరున విలపించింది.

మహిళా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి

జవహర్‌నగర్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జవహర్‌నగర్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి, సీనియర్ నాయకుడు మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఏఐసీసీ నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ అనిల్‌థామస్, అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీతామహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. మహిళా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆర్థిక ఇబ్బందులు తప్పాయన్నారు. అనంతరం బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు చెందిన 300 మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, నాయకులు సదానంద్, రాజుయాదవ్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, అనంతలక్ష్మీ, మెట్టు ప్రణీత్, శ్రీకాంత్, సాయికృష్ణ, రాజుయాదవ్, మంజుల, లక్ష్మణ్, భాస్కర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం

పోచారం: లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కార్మికులు, రైతులు, మహిళలకు మేలు జరుగుతుందని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రేవంత్ టీమ్ మెంబర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వరికుప్పల వెంకటేశ్, దేవేందర్, రమేష్, పద్మావతి, శశికళ, సునీత, కవిత, వనజ తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో మెట్టు వెంకన్న పాటల సీడీని ఆవిష్కరిస్తున్న సునీతామహేందర్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్‌ను గెలిపించాలంటూ ప్రచారం

ఘట్‌కేసర్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలే ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పావనీ జంగయ్య, నాయకులు నాగరాజు, ఆంజనేయులు, శివ, ప్రదీప్‌రెడ్డి, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కీసర మండలంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

కీసర: కీసర మండలం, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నేతల ప్రచారం జోరందుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను ప్రజలకు తెలియజేస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డికి ఓట్లు వేయాలని ఓటర్లను నేతలు కోరుతున్నారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, తటాకం వెంకటేష్, బలిదే రమేష్‌గుప్తా, మాచ్చాని జంగయ్యయాదవ్, దయానంద్‌గౌడ్, రాయిల శ్రావన్‌కుమార్‌గుప్తా, రామిడి స్వప్న, తటాకం లక్ష్మణ్, మొర్గ ముత్యాలు, ఉమాపతి, జూపల్లి రవీందర్, మల్లేష్, ముద్దం వెంకటేష్, అశోక్, అరుందతి, ముద్దం మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మతతత్వ పార్టీలకు దూరంగా ఉండాలి

మేడ్చల్: మతం, దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసే పార్టీలకు మేడ్చల్ పట్టణ ప్రజలు దూరంగా ఉండాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు లాయక్ అలీ అన్నారు. మైనార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో మతం పేరుతో కొంతమంది రాజకీయం చేస్తున్నారని, దేశంలో లౌకికవాదం కాపాడే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు.



కీసరలో కాంగ్రెస్ నేతల ప్రచారం



మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

కంటోన్మెంట్‌కు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు



సాక్షి, మేడ్చల్ జిల్లా: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు శనివారం కలెక్టరేట్‌లో వివిధ పార్టీ ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ పాట్‌ల కేటాయింపు ప్రక్రియను రెండో దశ ర్యాండమైజేషన్ ద్వారా సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి గౌతమ్, కంటోన్మెంట్ జాయింట్ సీఈఓ ఆకాశ్ కుమార్ శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 232 పోలింగ్ కేంద్రాలకు 580 బ్యాలెట్ యూనిట్లు, 290 కంట్రోల్ యూనిట్లు, 324 వీవీపాట్స్ కేటాయించినట్లు పేర్కొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు సహకరించాలి



శామీర్‌పేట్: బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మేడ్చల్ జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సభ్యుడు బీఎస్ రామ్మోహన్ అన్నారు. శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 18 ఏళ్లలోపు యువతులు, 21 ఏళ్లలోపు యువకులకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. బాల్య వివాహాల నియంత్రణపై పిల్లల తల్లులు, బాలికలకు అవగాహన కల్పించారు. 1098, 112 నంబర్లకు ఫోన్ చేసి బాల్య వివాహాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు కరుణ, రాణి, అనురాధ, నర్మద, నాయకులు జస్వంత్‌రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.